జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

PRGI NO: APTEL/26/A7657

జ్యోతి శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ ॥ సంపుటి:1 ॥ సంచిక: 19 ॥ శనివారం ॥ 3-10-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-

03 అక్టోబర్ 2026 - శనివారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - వర్ష ఋతువు భాద్రపద మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:10 సూర్యాస్తమయం - సా. 6:00 తిథి సప్తమి ఉ. 8:00 వరకు తరువాత నవమి సంస్కృత వారం స్థిర వాసరః నక్షత్రం ఆరుద్ర రా. 1:28ం వరకు తరువాత పునర్వసు యోగం వారియ మ. 3:16 వరకు కరణం బవ ఉ. 8:00 వరకు భాలవ సా. 6:56 వరకు వర్జ్యం ఉ. 10:49 నుండి మ. 12:19 వరకు దుర్ముహూర్తం ఉ. 7:45 నుండి ఉ. 8:32 వరకు రాహుకాలం ఉ. 9:07 నుండి ఉ. 10:36 వరకు యమగండం మ. 1:33 నుండి మ. 3:02 వరకు గుళికాకాలం ఉ. 6:10 నుండి ఉ. 7:38 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:34 నుండి తె. 5:22 వరకు అమృత ఘడియలు సా. 4:05 నుండి సా. 5:35 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:41 నుండి మ. 12:28 వరకు గమనిక: "ం" అనగా మరుసటి రోజున

తొలి సినిమాకే
రూ.70 లక్షలు..








# రాయలసీమకు లక్ష కోట్ల ఉద్యాన ప్రణాళిక

## మదనపల్లెలో కీలక ప్రాజెక్టులకు శ్రీకారం

**చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన.. గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా సీమ రూపాంతరం**

రాయలసీమ అభివృద్ధికి కొత్త దిశగా లక్ష కోట్ల రూపాయల వ్యయంతో ఉద్యాన రంగంలో భారీ ప్రణాళికకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో రాయలసీమ ఉద్యాన హబ్, భారతీయ వ్యవసాయ విద్యాలయానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.

మదనపల్లె, అక్టోబర్ 2: ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్, ప్రముఖ పారిశ్రామికవేత్త అనంత్ అంబానీ తదితరులు పాల్గొన్నారు. రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాయలసీమలో కరవు పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్రానికి పలుమార్లు వివరించామని చెప్పారు. రైతుల అవసరాలను గుర్తించి కేంద్రం సహకరిస్తోందని పేర్కొన్నారు. లక్ష కోట్ల తరువాయి 2 వ పేజీలో...

## ఈసీపై సమరం.. SIRపై సంగ్రామం!



**SIRపై దేశవ్యాప్త ఆందోళనలు**

**సీఈసీ రాజీనామాకు డిమాండ్**

**ఢిల్లీలో ఆంక్షలు.. ముంబైలో కౌంటర్ నిరసనలు**

**గాంధీ బాటలో ఉద్యమమా.. రాజకీయ వ్యూహమా?**

SIRపై అభ్యంతరాలు, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసనలు రాజకీయ చర్చకు దారితీశాయి. ఇండియా కూటమి పార్టీలు, విద్యార్థి సంఘాలు, పౌర సమాజానికి చెందిన వర్గాలు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆందోళనలకు పిలుపునివ్వగా.. మరోవైపు కాక్రోచ్ జనతా పార్టీ ముంబైలోని శివాజీ పార్క్‌లో నిరసన చేపట్టింది. SIR ప్రక్రియను నిలిపివేయడం, ఓటర్ల జాబితాలపై పారదర్శకత తరువాయి 2 వ పేజీలో..

## గాంధీ, శాస్త్రికి ఘన నివాళులు

**క్యాంపు కార్యాలయంలో జయంతి వేడుకలు**

**చంద్రబాబు నాయుడు పుష్పాంజలి**




అమరావతి, అక్టోబర్ 2: జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘన నివాళులు అర్పించారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి ఘటించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ చేసిన సేవలు, దేశ నిర్మాణంలో శాస్త్రి అందించిన నాయకత్వాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. మహాత్మా గాంధీ అహింస, సత్యం, శాంతి సిద్ధాంతాలతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆయన అందించిన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని అన్నారు. గాంధీ ఆశయాలు నేటి తరాలకు సైతం స్ఫూర్తిగా నిలుస్తున్నాయని తరువాయి 2 వ పేజీలో...



## నక్కపల్లి పోలీస్ స్టేషన్ పనుల పరిశీలన

**నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్ష**

**ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలపై దృష్టి**

**పోలీసు సిబ్బందికి వసతుల కల్పనకు ప్రాధాన్యం: హోంమంత్రి అనిత**

నక్కపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించిన మంత్రి, సంబంధిత పోలీసు అధికారులు మరియు నిర్మాణ బాధ్యులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులను తెలుసుకున్నారు.

నక్కపల్లి, అక్టోబర్ 02: పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేయనున్న సదుపాయాలపై మంత్రి ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా కార్యాలయ ఏర్పాట్లు ఉండాలని, ఫిర్యాదుదారులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని తరువాయి 2 వ పేజీలో...



## రాయలసీమకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్ దిశగా అడుగులు

**రూ. లక్ష కోట్ల పెట్టుబడులతో సమగ్ర ప్రణాళిక**

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు**

**మదనపల్లెలో అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన**

మదనపల్లె, అక్టోబర్ 2: కరవుతో గుర్తింపు పొందిన రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. మదనపల్లెలో రాయలసీమ సమగ్ర ఉద్యాన కేంద్రం, భారత వ్యవసాయ విద్యాలయానికి జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో తరువాయి 2 వ పేజీలో...

## ఐసీఐసీఐ లైఫ్‌కు కొత్త సారథి

**ఎండీ, సీఈఓగా సిద్ధార్థ మిశ్రా**



ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి కొత్త మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా సిద్ధార్థ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత ఎండీ, సీఈ ఓ అనూప్ బాగ్చి రాజీనామా చేయ డంతో ఆయన స్థానంలో మిశ్రాను ఎంపిక చేశా రు. అక్టోబర్ 6, 2026 నుంచి మిశ్రా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టనుండగా.. తరువాయి 2 వ పేజీలో..

## కోటా కోసం కొట్లాట

**34 శాతం బీసీ కోటాపై పోరాటం**

**హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు**

ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభు త్వం జారీ చేసిన రెండు జీవోలను హైకో ర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో ప్రభు త్వం సుప్రీంకోర్టును ఆశ్రయించేందు కు సిద్ధమైంది. ఈ వ్యవహారంపై ఢిల్లీలోని సీనియర్ న్యాయ నిపుణులతో స్వయంగా మాట్లాడిన సీఎం చంద్రబాబు ఇవాళ మధ్యాహ్నానికల్లా అత్యున్నత న్యాయస్థానం లో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాల ని అధికారులను స్పష్టంగా ఆదేశించారు. పంచాయతీరాజ్, పురపాలక శాఖల తర పున అత్యున్నత న్యాయస్థానంలో బలమైన న్యాయవాదులతో తరువాయి 2 వ పేజీలో..



# నేటి రాశి ఫలాలు

మేషం: పితృ వర్గీయులతో వివాదాలు కొంత చికాకు పరుస్తాయి. చేపట్టిన పనులలో ప్రతిష్టంభన కలుగుతాయి. రెండు రకములైన ఆలోచనల వల్ల నష్టాలు తప్పవు. వ్యాపార, ఉద్యోగాలు అంతంత మాత్రంగా సాగుతాయి. బంధువులతో అకారణ వివాదాలు తప్పవు. కొన్ని వ్యవహారాలు దైవానుగ్రహంతో పూర్తి చేస్తారు.

వృషభం: ఇతరులపై మీ ఆలోచనా విధానం మార్చుకోవడం మంచిది. వృధా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. పనుల్లో ప్రతిబంధకాలు ఉంటాయి. ఉద్యోగాలలో స్థానచలన సూచనలు ఉన్నవి. జీవిత భాగస్వామితో ఊహించని వివాదాలు కలుగుతాయి. సోదరులతో స్థిరాస్తి ఒప్పందాలు వాయిదా వేస్తారు.

మిధునం: వ్యాపారాల్లో ఆశించిన విధంగా రాణిస్తారు. నూతన విషయాలపై దృష్టి సారిస్తారు. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. ఉద్యోగంలో అధికారులతో చర్చలు ఫలిస్తాయి. నూతన వస్త్ర ఆభరణాలు కొనుగోలు చేస్తారు. చిన్ననాటి మిత్రులతో విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

కర్కాటకం: ప్రముఖులతో పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. ఇంటా బయట అందరితో సఖ్యతగా వ్యవహరిస్తారు. నూతన వాహనం కొనుగోలు చేస్తారు. వ్యాపార ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు. ఒక వ్యవహారంలో సన్నిహితులు సహాయ సహకారాలు అందుతాయి. చేపట్టిన పనులలో యత్న కార్యసిద్ధి కలుగుతుంది.

సింహం: చిన్ననాటి మిత్రుల ఆగమనం ఆనందం కలిగిస్తుంది. సమాజంలో పేరు కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగాలలో నూతన ప్రోత్సాహకాలు అందుతాయి. ఆర్ధికంగా మరింత మెరుగైన పరిస్థితులు ఉంటాయి. సంతానానికి నూతన విద్యా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

కన్య: ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చేయటం మంచిది కాదు. బంధుమిత్రులతో వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. బంధుమిత్రులు మీ మాటతో విభేదిస్తారు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి. నూతన ప్రయత్నాలు చేస్తారు. వృత్తి వ్యాపారాలలో ఆలోచనలు నిలకడగా ఉండవు.

తుల: స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు వేగవంతం చేస్తారు. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. కొన్ని విషయాలలో ఆత్మీయుల సహాయ సహకారాలు అందుతాయి. సమాజంలో గౌరవ మర్యాదలకు లోటు ఉండదు.

వృశ్చికం: వ్యాపారాలలో స్వల్ప లాభాలు అందుకుంటారు. వృత్తి ఉద్యోగాలలో అధికారుల నుంచి ఒత్తిడి అధికమవుతుంది. చేపట్టిన పనులలో జాప్యం కలుగుతుంది. నిరుద్యోగులకు ఒక వార్త సంతోషాన్నిస్తుంది. చేపట్టిన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. ఆర్థిక విషయాలు నిరుత్సాహపరుస్తాయి.

ధనస్సు: బంధువులతో వివాదాలు పరిష్కారమవుతాయి. చిన్ననాటి మిత్రుల నుంచి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. వృత్తి ఉద్యోగాలలో కీలక నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగుతారు. వ్యాపారాలు సంతృప్తికరంగా సాగుతాయి. నూతన వాహనం కొనుగోలు చేస్తారు .కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది.

మకరం: దూరప్రయాణ సూచనలున్నవి. స్వల్ప ఆరోగ్య సమస్యలు బాధిస్తాయి. నూతన వ్యాపార ప్రారంభానికి అవరోధాలు కలుగుతాయి. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగుతాయి. ఆర్థిక పరిస్థితి కొంత ఇబ్బంది కలిగిస్తుంది. నూతన ఋణప్రయత్నాలు కలసిరావు. చేపట్టిన పనులలో శ్రమపడ్డా ఫలితం కనిపించదు.

కుంభం: వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తికరంగా సాగుతాయి. ముఖ్యమైన పనులు సమయానికి పూర్తిచేస్తారు. దైవ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. నూతన గృహ నిర్మాణ ప్రయత్నాలు ప్రారంభిస్తారు. అందరిలోనూ గౌరవ మర్యాదలు పెరుగుతాయి. ఇంటా బయట ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి.

మీనం: వృత్తి ఉద్యోగాలలో అధికారుల అనుగ్రహంతో పదోన్నతులు పెరుగుతాయి. నిరుద్యోగులకు నూతన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. నూతన వ్యాపారాలకు పెట్టుబడులు అందుతాయి. కుటుంబ సభ్యులతో శుభకార్యాల్లో పాల్గొంటారు. మొండి బకాయిలు వసూలవుతాయి.





# రాయలసీమకు లక్ష కోట్ల ఉద్యాన ప్రణాళిక

మొదటి పేజీ తరువాయి

రూపాయల పెట్టుబడితో రాయలసీమ ఉద్యాన హబ్ ప్రాజెక్టును ప్రారంభించడం ప్రాంత చరిత్రలో కీలక ఘట్టమని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం, మెరుగైన మార్కెట్ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రాయలసీమను కరవు ప్రాంతంగా కాకుండా ఫలసంపదకు కేంద్రంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సాగునీటి వసతులు కల్పిస్తే సీమ రైతులు అద్భుత ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. ఆరు లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటల సాగును విస్తరించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రాథమిక రంగ వృద్ధిలో ఉద్యాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. హంద్రీనీవా రెండో దశ, వెలిగొండ రెండో దశ, మడకశిర కాలువ విస్తరణ వంటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. మూడు సంవత్సరాల్లో ముప్పై ఆరు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని వెల్లడించారు.

ఉత్పత్తికి మార్కెట్ అనుసంధానం కల్పిస్తే రైతులు మరింత సంపద సృష్టించగలరని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ద్వారా పంటల ప్రణాళిక, ధరల స్థిరీకరణ, మార్కెట్ అవకాశాల విస్తరణకు దోహదపడుతుందని చెప్పారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత, నీటి సంరక్షణ



పద్ధతులు, పంటకుంటలు, జలవనరుల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి, వ్యవసాయ రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. అనంత్ అంబానీ కూడా వ్యవసాయ, ఉద్యాన రంగాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించనున్నట్లు తెలిపారు. రాయలసీమ ఉద్యాన హబ్, భారతీయ వ్యవసాయ విద్యాలయం ఏర్పాటుతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయని కార్యక్రమంలో పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

# నక్కపల్లి పోలీస్ స్టేషన్ పనుల పరిశీలన

మొదటి పేజీ తరువాయి

అధికారులకు సూచించారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా పోలీస్ స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.

పోలీసు సిబ్బంది విధులు నిర్వహించేందుకు అనుకూల వాతావరణం కల్పించడం అత్యంత ముఖ్యమని మంత్రి అన్నారు. సిబ్బందికి అవసరమైన కార్యాలయ వసతులు, విశ్రాంతి గదులు, ఇతర సౌకర్యాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. మెరుగైన వసతులు ఉంటే సేవల నాణ్యత కూడా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసింగ్ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల్లో విశ్వాసం పెంపొందించే విధంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని తెలిపారు. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల ఆధునీకరణకు చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక పరికరాలు, మెరుగైన భవనాలతో పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నక్కపల్లి పోలీస్ స్టేషన్ నిర్మాణం పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్మాణ పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీ, శాస్త్రికి ఘన నివాళులు

మొదటి పేజీ తరువాయి

అభిప్రాయపడ్డారు.లాల్ బహుదూర్ శాస్త్రి నిరాడంబర జీవనం, నిజాయితీ రాజకీయాలకు ప్రతీకగా నిలిచారని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను ఎల్లప్పుడూ ముందుంచిన నాయకుడిగా ఆయన చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని సమర్థంగా నడిపించిన నాయకత్వాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. దేశాభివృద్ధికి మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి అందించిన సేవలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ముఖ్యమంత్రి తెలిపారు. వారి జీవితాల్లోని విలువలు, క్రమశిక్షణ, సేవాభావం సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.జయంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, అధికారులు కూడా ఇద్దరు మహనీయుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వారి సేవలను స్మరించుకుంటూ ప్రత్యేకంగా నివేదనలు చేశారు. దేశం కోసం వారు చేసిన త్యాగాలను కొనియాడారు. ఈ సందర్భంగా గాంధీ, శాస్త్రి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఈసీపై సమరం.. SIRపై సంగ్రామం!

మొదటి పేజీ తరువాయి

పెంచడం, సీఈసీ రాజీనామా వంటి డిమాండ్లు ఈ ఆందోళనల్లో ప్రధానంగా వినిపించాయి. గాంధీ జయంతినే నిరసనలకు ఎంచుకోవడం వెనుక ప్రతీకాత్మక రాజకీయ సందేశం ఉన్నట్టు తెలుస్తోంది. గాంధీజీ సత్యం, అహింస, ప్రజా భాగస్వామ్యం వంటి విలువలతో ముడిపడి ఉన్న రోజు కావడంతో.. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజల ఓటు హక్కు, ప్రజాస్వామ్య సంస్థలపై జవాబుదారీ తనం వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేం దుకు ఈ తేదీని ఉపయోగించాలన్నది నిరసన కారుల వ్యూహంగా కనిపిస్తోంది. సీజేపీ కూడా అక్టోబర్ 2నుంచే దేశవ్యాప్త ఆందోళనలకు శ్రీకారం చుడతామని ముందుగానే ప్రకటించింది. ఇక ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో హైఅలర్ట్ ప్రకటించారు. పలు ప్రాంతాల్లో ఆంక్షలు విధించారు. ఇంర్నెట్ సేవలు సైతం బంద్ చేశారు. జంతర్ మంతర్, కన్నాట్ ప్లేస్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మరోవైపు భద్రతా కారణాలను దృష్టిలో ఉంచుకుని 11 మెట్రో స్టేషన్ల ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లు సైతం మూసివేశారు. జంతర్ మంతర్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. అంతేకాకుండా నగరవ్యాప్తంగా 163 సెక్షన్ విధించారు.

ఆంక్షలు విధించడంపై సీజేపీ పార్టీ ఎక్స్ వేదికగా స్పందించింది. అవే పాత ఎత్తుగడలు, పాత పద్ధతులు పాటిస్తున్నారని పేర్కొంది. రోడ్లను దిగ్బంధించారని, బారీ కేడ్లు ఏర్పాటు చేశారని తెలిపింది. దీంతో ాx=పై రాజకీయ పోరాటం కేవలం ఎన్నికల జాబితా సవరణ అంశాన్ని దాటి.. నిరసన హక్కు, ప్రజాస్వామ్య సంస్థలపై విశ్వాసం వంటి విస్తృత ప్రశ్నలకు దారి తీసింది. ముంబైలో మాత్రం మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. జబీూ నిరసనకు వ్యతిరేకంగా జెన్ నెక్ట్స్ ముంబై పేరుతో యువత ఆందోళనకు దిగారు. దీంతో ఒకే అంశంపై పరస్పర విభిన్న వాదనలు బహిరంగంగా కనిపించాయి. జబీూ వర్గాలు SIR, ఎన్నికల సంఘం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతుండగా.. వ్యతిరేక వర్గాలు ఆ ఆరోపణలను ఖండిస్తూ నిరసన చేపట్టాయి. ఈ పరస్పర ఆందోళనలు సోషల్ మీడియాలోనూ వాగ్వాదాలకు దారితీశాయి. దీంతో సీజేపీకి వ్యతిరేకంగా జెన్ నెక్ట్స్ ముంబయి పేరుతో కొత్త ఆందోళన పుట్టుకురావడం రాజకీయ వర్గాల్లో చర్చగా మారింది. అయితే అసలు రాజకీయ ప్రశ్న మాత్రం ఇక్కడే ఉంది.

# ..కొత్త సారథి

మొదటి పేజీ తరువాయి

అవసరమైన నియంత్రణ సంస్థల ఆమోదాలకు లోబడి అక్టోబర్ 14 నుంచి లేదా ఐఆర్‌డీఏఐ ఆమోదం లభించే తేదీ నుంచి అదనపు డైరెక్టర్, ఎండీ, సీఈఓగా ఐదేళ్లపాటు కొనసాగనున్నారు. భువనేశ్వర్‌లోని ఉత్కల్ విశ్వవిద్యాలయం నుంచి సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీతో పాటు ఫైనాన్స్ ప్రత్యేకతతో మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా పొందిన సిద్ధార్థ మిశ్రాకు.... బ్యాంకింగ్ రంగంలో 26 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. ప్రస్తుతం ఐసీఐసీఐ బ్యాంక్‌లో డిజిటల్ ఛానెల్స్, భాగస్వామ్యాలు, వాయిస్ ఛానెల్, కస్టమర్ సర్వీస్, ఎన్‌ఆర్‌ఐ, ఐఎఫ్‌ఐజీ విభాగాలను పర్యవేక్షిస్తున్నారు. బ్యాంకింగ్ రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న మిశ్రా.. ఇకపై ఇన్సూరెన్స్ వ్యాపారానికి నాయకత్వం వహించనున్నారు. మరోవైపు దాదాపు మూడు దశాబ్దాలుగా ఐసీఐసీఐ గ్రూప్‌లో వివిధ కీలక బాధ్యతలు నిర్వహించిన అనూప్ బాగ్చి.. అక్టోబర్ 13న పనివేళలు ముగిసిన తర్వాత ఎండీ, సీఈఓ పదవికి రాజీనామా చేయనున్నారు. బాగ్చి రాజీనామాను బోర్డు ఆమోదిస్తూ.. ఐసీఐసీఐ గ్రూప్ వృద్ధి, విజయానికి ఆయన అందించిన సేవలను ప్రశంసించింది. ముఖ్యంగా ఐసీఐసీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌ను బలమైన ఫ్రాంచైజీగా తీర్చిదిద్దడంలో బాగ్చి కీలక పాత్ర పోషించారని పేర్కొంది. ఆయన తదుపరి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు వెళ్లనున్న నేపథ్యంలో.. ఐసీఐసీఐ లైఫ్‌కు సిద్ధార్థ మిశ్రా నాయకత్వ బాధ్యతలు చేపట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# రాయలసీమకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్ దిశగా అడుగులు

మొదటి పేజీ తరువాయి

కలిసి పాల్గొన్న ఆయన రాయలసీమ అభివృద్ధిపై ప్రభుత్వ దృక్పథాన్ని వివరించారు. ఉద్యాన రంగంలో భారీ పెట్టుబడులతో రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రూ. లక్ష కోట్ల పెట్టుబడులతో సమగ్ర ప్రణాళిక అమలు చేస్తున్నామని చెప్పారు. రైతు పొలం నుంచి అంతర్జాతీయ మార్కెట్ వరకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నామని వివరించారు. నిల్వ కేంద్రాలు, శీతల గిడ్డంగులు, విలువ ఆధారిత ఉత్పత్తి కేంద్రాలు, రవాణా సదుపాయాలను విస్తరించడం ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.రాయలసీమ చరిత్ర, సంస్కృతి, వ్యవసాయ సామర్థ్యాన్ని ప్రస్తావించిన పవన్ కళ్యాణ్ గతంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న ఈ ప్రాంతం ఇప్పుడు అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాగునీటి వనరులు, రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు.

# శ్వేత సంపాదకీయం

**శనివారం 3-10-2026**

# కాలుష్యానికి కారణమెవరు!?

ఢిల్లీ పేరుచెప్పగానే నేటి కాలంలోటక్కునగుర్తుకు వచ్చేది కాలుష్యం. కొన్ని ఏళ్లుగా ఢిల్లీని శాసిస్తున్నది ఈ కాలుష్య మహమ్మారి. రాత్రి పగలు అనె తేడా లేకుండా ఎప్పుడు చుసిన కాలుచయం విరజిమ్ముతూనే ఉంది. మరి ఈ కాలుష్యం ఇంతలా పెరిగిపోవడానికి కారణమెవరు?. ఎందుకు ఇంతలా రోజురోజుకి పెరుగుతుంది? అంటే దీనికి ఎక్కడా సమాధానం లేకుండా పోయింది. చేతులుకాలాక ఆకులు పట్టుకున్నట్లు.. ఇప్పుడు చర్యలు చేపడితే ఎం లాభం? నిజంగా దీనికి నిజమైన సమాధానం చెప్పలేక అధికారులు చేతులెత్తేస్తున్నారు. ప్రతి ఏటా ఢిల్లీ ప్రభుత్వం కాలుష్యాన్ని నియంత్రించే చర్యలు కొన్ని ప్రకటిస్తుంది. శీతాకాలంలో పాలకులకు ఇది ఒక క్రమం తప్పలేని ఎజెండా. సోమవారం కూడా మళ్ళీ అదే జరిగింది. పలురకాల నిర్మాణాలమీద నిషేధం విధించారు, కార్యాలయ వేళల్లో మార్పుచేర్పులు ప్రకటించారు, ఆఫీసులకు వచ్చిపనిచేసే సిబ్బందిలో సగంమందిని ఇంటినుంచి పనిచేయాలంటున్నారు, నగరం బయట రిజిస్టరయిన వాహనాల నగర ప్రవేశాన్ని అడ్డుకుంటున్నారు, పార్కింగ్ చార్జీలు కూడా పెంచారు. ఈ జాబితాలో ఏవి ఎప్పటినుంచి అమల్లోకి రాబోతున్నాయన్నది అటుంచితే, శీతాకాలం ప్రవేశం వరకూ ఇష్టారాజ్యంగా సాగినవన్నీ, ఇప్పుడు అత్యంత ప్రమాదకరమైనవిగా తోచడం, పరిణమించడం విశేషం. ఇప్పటిచలి తాత్కాలికమేనని, అల్పపీడన ప్రభావం తగ్గితే పరిస్థితిలో కాస్తంత మార్పు రావచ్చని అంటున్నప్పటికీ, కాస్తంత అటూఇటూగా ఈ సంక్షోభం ఏటా ఎదుర్కోక తప్పనిదే. నిర్మాణాలు, కూల్చివేతలమీద పూర్తిస్థాయి నిషేధాన్ని అటుంచితే, ఇప్పటికే అమలులో ఉన్న 'నో ఫ్యూయల్--నో పీయూసీ' విధానాన్ని మరింత కఠినంగా అమలు చేస్తారట. ఆటోమేటిక్ నంబర్‌ప్లేట్ రికగ్నేషన్ కెమెరాలు ఉన్న ఐదువందల పెట్రోల్ బంకుల్లో పాతవాహనాలమీద విరుచుకుపడతారట.

రెండున్నర లక్షలవాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలు చేయబోతున్నట్టు, ఉన్న ఐదువేల ఎలక్ట్రిక్ బస్సులకు మరో నూటయాభై బస్సులను చేర్చి ప్రజారవాణాను మెరుగుపరచనున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. పార్కింగ్ ఫీజులను భారీగా పెంచితే, ప్రజలు విధిగా ప్రజారవాణావైపు పరుగులు తీస్తారని అది బలంగా నమ్ముతున్నట్టు కనిపిస్తోంది. ప్రజలు నిజంగానే పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు మీదే ఆధారపడితే, ఢిల్లీలో ఉన్న ఆ వ్యవస్థ ఏమాత్రం సరిపోదు. పద్నాలుగువేల బస్సులు అవసరమైన చోట సగం మాత్రమే ఉన్నాయి, నగరంలోని మొత్తం ప్రయాణికుల్లో ఐదుశాతం జనాభాను మాత్రమే మెట్రో తీసుకుపోతోంది. ఇక, వెచ్చదనంకోసం ప్రజలు చెత్తనీ, బొగ్గూకట్టెలూ కాల్చకుండా నిరోధించడానికి తాత్కాలికంగా విద్యుత్ హీటింగ్ స్పాట్‌లు ఏర్పాటు చేస్తే ప్రజలంతా అక్కడికే వెళ్ళి చలికాచుకుంటారని కూడా ప్రభుత్వం నమ్మకం. కాలుష్యకాలం కమ్ముకొచ్చినప్పుడు, బాణాసంచా వినియోగం కూడా ఒక పెద్దసమస్యగా, వివాదంగా మారడం ఏటా ఉన్నదే. టపాసుల వాడకంమీద ఆంక్షలు విధించాలంటూ దాఖలైన పిటిషన్‌మీద సుప్రీంకోర్టు బుధవారం తన అభిప్రాయాన్ని ప్రకటిస్తూ, పూర్తి నిషేధానికి తాను అనుకూలం కాదని, అలాగని, రోజంతా కాల్చడానికి ఒప్పుకోనని వ్యాఖ్యానించింది. కొన్ని రకాల టపాసుల తయారీకి కూడా ఇకపై వీలు కలగబోతోంది. దీపావళినాడు బాణాసంచా కాల్చే విషయంలో సుప్రీంకోర్టు వైఖరిలో ఇటీవల పెనుమార్పు వచ్చిన విషయం తెలిసిందే. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఏలుబడిలో ఉన్నంతకాలం ఢిల్లీలో టపాసులమీద నిషేధం అమలైంది. మొదట్లో బేరియం లవణాలు లేని టపాసుల తయారీకి అనుమతించినప్పటికీ, ఆ మినహాయింపు కూడా దుర్వినియోగం కావడంతో పూర్తి నిషేధం అమలైంది. పాలకుల, న్యాయస్థానాల చొరవవల్ల, పెరిగిన కాలుష్యభయం వల్ల ఢిల్లీ వాసుల్లో కూడా టపాసులమీద మోజు తగ్గింది.

విపక్షంలో ఉండగా, ఈ నిషేధాన్ని తప్పుబడుతూ వచ్చిన బీజేపీ ఢిల్లీలో తాను అధికారంలోకి రాగానే టపాసులపై సర్వోన్నత న్యాయస్థానంతోనే సరే కానివ్వండని అనిపించుకుంది. పొరుగురాష్ట్రాల్లో పంటవ్యర్థాలను తగలబెట్టడం కూడా ఢిల్లీ కాలుష్యానికి ఒక బలమైన కారణం కనుక, పరిస్థితిలో మార్పు వస్తున్నా ఈ మారు కూడా ఆ ప్రభావాన్ని కాదనలేం. ఇప్పుడు ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళికలో అనేకం గతకాలంలోనూ అమలు జరిగినవే. గద్దెమీద ఎవరున్నా ఈ తక్షణ ఉపశమన చర్యలనే మహాద్భుతమైనవిగా అభివర్ణించుకోవడం సహజం. గ్యాస్ చాంబర్‌లాగా తయారైన ఢిల్లీలో వాయురూపంలో ఉన్న విషాన్ని దిగమింగుతున్న సామాన్యులకు ఏటా వచ్చే ఈ ఆపదనుంచి విముక్తి ఎప్పుడో తెలియడం లేదు. అంటే ఈ ప్రశ్నకు సమాధానం దొరకని పరిస్థితి. ఇప్పటికైనా ఓ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటూ కొన్ని కటినమైన నిర్ణయాలు అమలు చేస్తూ ఢిల్లీలో పేరుకుపోయిన కాలుష్య మహమ్మారిని పారద్రోలవచ్చు. ఆ దిశగా అధికారులు పాలకులు ఆచరణలో పెట్టి ఢిల్లీని కాపాడాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. లేదంటే మ్మున్ముందు మరింత ప్రాణాంతకంగా మరోచ్చునని సూచిస్తున్నారు.



టీపీసీసీ ఓబీసీ చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారి ఆధ్వర్యంలో శుక్రవారం శంషాబాద్ గొల్లపల్లిలో ద సింహ గర్జన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఓబీసీ, నేషనల్ ఓబీసీ సెక్రటరీ వి.హనుమంత్ రావు వివిధ నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఇంచార్జ్ లు, రంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు చిగురింత పారిజాత నర్సింహారెడ్డి,రాష్ట్ర ఓబీసీ కన్వీనర్లు డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ కేత్తూరి వెంకటేష్, రాష్ట్ర అబ్జర్వర్లు పొలాగౌని శ్రవణ్ కుమార్ గౌడ్, వరికుప్పల సుధాకర్, నర్రా శ్రవణ్ కుమార్, శామీర్ పేట్ రాజేష్ లతో పాటు స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకలు పాల్గొని అక్టోబర్ 4న జరిగే భారీ ఓబీసీ సింహ గర్జన సమీక్ష నిర్వహించారు.

# స్వచ్ఛ ఏలూరుకు భాగస్వామ్యం కావాలి



## కలెక్టర్ వెట్రి సెల్వి

ఏలూరు, అక్టోబర్, 2 : ప్రజా భాగస్వామ్యం తోనే 'స్వచ్ఛ ఏలూరు జిల్లా' సాధ్యమని, జిల్లాను స్వచ్ఛ ఏలూరు జిల్లాగా రూపొందించడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ఏలూరు కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పరిశుభ్రత అనేది మన జీవితంలో భాగం కావాలన్నారు. స్వచ్ఛత అనేది ముందుగా మన ఇంటినుండే ప్రారంభం కావాలన్నారు. పరిసరాల పరిశుభ్రతను ప్రజలందరూ బాధ్యతగా తీసుకోవాలని, తమ ఇంటిలోని చెత్తను రోడ్లపై వేయకుండా, ఇంటిలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి ఇంటికి చెత్త సేకరణ కు వచ్చే సిబ్బందికి అందించాలన్నారు. ఆరోగ్యవంతమైన పరిసరాలకు పరిశుభ్రత ఎంతో ప్రధానమని, ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి, స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర లక్షలను సాదించేందుకు కృషిచేయాలన్నారు. మన పిల్లలకు చిన్నతనం నుండే పరిశుభ్రతకు అవగాహన కలిగించాలన్నారు. ఏలూరు నగరంలో వాయు కాలుష్యం తగ్గించి 'స్వచ్ఛ వాయు సర్వేక్షన్' లో జాతీయ స్థాయిలో 4వ స్థానం సాధించామని, అదేవిధంగా పారిశుధ్య నిర్వహణలో రాష్ట్ర స్థాయిలో కూడా స్వచ్ఛ అవార్డులను మన జిల్లా సాధించిందని, ఇందుకు అధికారులను అభినందిస్తున్నానన్నారు. . ఇదే స్పూర్తితో భవిష్యత్తులో జాతీయ, రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ అవార్డులు ఏలూరు జిల్లాకు సాధించాలని కృషి చేయాలన్నారు. జిల్లాలో ప్లాస్టిక్ వినియోగాన్ని కూడా నియంత్రించాలని, ప్లాస్టిక్ వ్యర్ధాలను సేకరించేందుకు జిల్లాలో 'స్వచ్ఛ రథాలు' మీ వద్దకు వస్తాయని, మీ వద్ద ఉన్న ప్లాస్టిక్ వస్తువులను వారికి అందిస్తే, వాటికి మీకు నిత్యావసర సరుకులు అందిస్తారన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి మరియు భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రి ల జన్మదినం సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిశుభ్రత, పారిశుధ్యం రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వ్యక్తులు, సంస్థలు, గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులకు కలెక్టర్ అవార్డులు అందించారు. ఈ సందర్భంగా ప్రజలు, అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా పంచాయతీ అధికారి జి.వి.కె. మల్లికార్జునరావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పీడీ శారద, మెప్మా పిడి రాజబాబు, సెట్ వెల్ సీఈఓ ప్రభాకరరావు, డిఎంహెచ్ఓ డా. శోభ , ద్వారకాతిరుమల వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఈఓ వేంద్ర త్రినాధరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.1.02 కోట్ల విరాళం

తిరుమల ప్రతినిధి, అక్టోబర్ 2: టీటీడీ ఆధ్వర్యంలోని ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన శ్రీ నోముల అశోక్‌కుమార్ రూ.1.02 కోట్ల విరాళాన్ని అందజేశారు. దాతను టీటీడీ చైర్మన్ శ్రీ బి.ఆర్. నాయుడు అభినందించారు. శ్రీవారి ఆశీస్సులు దాత, ఆయన కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రాణదాన ట్రస్ట్ సేవలకు సహకరిస్తున్న దాతలకు టీటీడీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

# SHG బ్యాంక్ లింకేజీలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానం

**పారదర్శకత, సాంకేతిక సంస్కరణలతో మహిళా ఆర్థిక సాధికారతకు పెద్దపీట**

**ఆధార్ బయోమెట్రిక్, URN వ్యవస్థలతో నిధుల దుర్వినియోగానికి చెక్**

**మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

అమరావతి, అక్టోబర్ 2 : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న వినూత్న సంస్కరణలతో స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) బ్యాంక్ లింకేజీ కార్యక్రమం కొత్త దిశలో పయనిస్తోందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ఆర్ఎల్ఎం ( సీ=వీ ) తాజా గణాంకాల ప్రకారం, 2026 సెప్టెంబర్ 15 నాటికి ఆంధ్రప్రదేశ్ రూ. 15,229.40 కోట్ల రుణ పంపిణీ, రూ. 82,639.56 కోట్ల రుణ నిల్వతో దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కంటే ముందంజలో నిలిచిందని మంత్రి వెల్లడించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు అందుతున్న ఈ రుణాలు కేవలం తాత్కాలిక సహాయంగా కాకుండా, కుటుంబాల ఆదాయాభివృద్ధికి, స్థిరమైన జీవనోపాధికి, మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

డిజిటల్ సంస్కరణలతో పారదర్శకత, ఆర్థిక భద్రత, ఆధార్ బయోమెట్రిక్ ప్రమాణీకరణ, సభ్యుల గుర్తింపు ధృవీకరణ ద్వారా నకిలీ సభ్యత్వాలు, నిధుల దుర్వినియోగానికి చెక్ పెట్టడం జరుగుతుందన్నారు. విశిష్ట రిజిస్ట్రేషన్ నంబర్ (ఖ=చీ) విధానంలో ప్రతి సంఘానికి ప్రత్యేక డిజిటల్ గుర్తింపునిచ్చి లావాదేవీల్లో పారదర్శకత పెంపొందిస్తామని మంత్రి తెలిపారు. రియల్‌టైమ్ డాష్‌బోర్డుల ద్వారా బ్యాంకు అధికారులు ఎస్‌హెచ్‌జీ ప్రొఫైల్స్, గ్రేడింగ్, రుణ వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలించే సదుపాయం ఏర్పాటుతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో 'బ్యాంక్ సఖీల' సహకారంతో మహిళలకు డిజిటల్ భద్రతపై అవగాహన కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు.



రిజిస్ట్రేషన్, సర్వీస్ ఛార్జీలు తగ్గించడం వల్ల ఒక్కో సంఘానికి ఏటా రూ. 32,500 వరకు ఆదా అవుతోందని.. గతంలో 7% నుంచి 14.50% వరకు ఉన్న వడ్డీ రేట్లను ప్రామాణీకరించి 7% నుంచి 11.70% పరిధికి తగ్గించడంతో మహిళా సంఘాలపై రుణ వ్యయ భారం గణనీయంగా తగ్గిందన్నారు. వార్షిక క్రెడిట్ జీవనోపాధి ప్రణాళిక (ూజుూ), మైక్రో క్రెడిట్ ప్లాన్ (వీజూ) ద్వారా వ్యవసాయం, పశు పోషణ, సూక్ష్మ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇస్తున్నామని... DAY - NRLM మార్గదర్శకాల ప్రకారం ఎస్‌హెచ్‌జీలకు హామీ లేని రుణ పరిమితిని రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షలకు పెంచామని తెలిపారు.

SHG బ్యాంక్ లింకేజీ లక్ష్యసాధనలో 2024--25లో రు. 32,190 కోట్లకు రు. 30,079 కోట్లు రుణపంపిణీతో 93 % లక్ష్యం చేరుకోగా... 2025-26లో 99 % లక్ష్యం చేరుకోగా... 2026-27 సంవత్సరంలో సెప్టెంబర్ నాటికి నిర్దేశించిన రు. 19,655 కోట్లకు గాను రు. 15,229 కోట్లు పంపిణీ చేసి ఇప్పటికే 78 % లక్ష్యం చేరుకున్నట్టు మంత్రి కొండపల్లి తెలిపారు. గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో 90 శాతానికి పైగా లక్ష్యాలను సాధించామని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ బ్యాంకులు, ూజుూ, ఎస్‌హెచ్‌జీ సమాఖ్యల సమన్వయంతో నిర్దేశిత లక్ష్యాలను చేరుకుంటామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు."మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడం, ప్రతి కుటుంబానికి స్థిరమైన ఆదాయ వనరులు కల్పించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత పురోగతి పథంలో నడిపించడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని మంత్రి కొండపల్లి స్పష్టం చేశారు.

# మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలి



**గాంధీజీ ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ: అక్టోబర్ 2, 2026: జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, సమానత్వం, స్వచ్ఛత వంటి ఉన్నతమైన ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం మరింత బలోపేతం అవుతాయని అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి అందించిన అపూర్వ సేవలను, స్వాతంత్ర్యోద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. భారతదేశ స్వాతంత్ర్య సాధన కోసం మహాత్మా గాంధీ అనుసరించిన సత్యాగ్రహం, అహింసా మార్గాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య ఉద్యమంలో చైతన్యం నింపడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని అన్నారు. గాంధీజీ బోధించిన సత్యం, అహింస, స్వచ్ఛత, సామాజిక సమానత్వం, మానవతా విలువలు నేటి సమాజానికి కూడా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ విలువలను చిన్ననాటి నుంచే పిల్లలకు, యువతకు పరిచయం చేసి, వాటిని ఆచరణలో పెట్టేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా జీవనంలో నిజాయితీ, బాధ్యత, క్రమశిక్షణ, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇతరుల పట్ల గౌరవం, సహనం, మానవతా దృక్పథంతో వ్యవహరించడం ద్వారా గాంధీజీ కలలుగన్న సమాజ నిర్మాణానికి దోహదపడగలరని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత, ప్రజా ప్రదేశాల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. గాంధీజీ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని అధికారులు, సిబ్బంది ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను సానుభూతితో, బాధ్యతాయుతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# విజయవాడ జిల్లా కారాగారంలో "ఖైదీల సంక్షేమ దినోత్సవం"

**గాంధీజీ సత్యం, అహింస మార్గాలను అలవర్చుకోవాలి**

**అడిషనల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి శ్రీ ఎం. సునీల్ కుమార్**

**ఆర్థిక ప్రయోజనాల కోసం చేయని నేరాలను నెత్తికెత్తుకోవద్దు.**

**ఖైదీలకు న్యాయమూర్తి హితవు**

మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక జిల్లా కారాగారంలో "ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ అడిషనల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి శ్రీ ఎం. సునీల్ కుమార్ హాజరయ్యారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో న్యాయమూర్తి ఎం. సునీల్ కుమార్ గారు మాట్లాడుతూ... ఖైదీలలో నిజమైన పరివర్తన రావాలంటే గాంధీజీ బోధించిన సత్యం, అహింస సిద్ధాంతాలను జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. చట్ట వ్యతిరేక మార్గాలకు దూరంగా ఉంటూ, కేవలం ఆర్థిక లాభాల కోసం ఇతరులు చేసిన నేరాలను తమ నెత్తిపై వేసుకోవద్దని స్పష్టం చేశారు. జైలు జీవితాన్ని సత్ప్రవర్తన అలవర్చుకునే అవకాశంగా మార్చుకోవాలని, జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకుని పరిపూర్ణ వ్యక్తులుగా సమాజంలోకి అడుగుపెట్టాలని ఉదాహరణలతో వివరించారు. అనంతరం గౌరవ న్యాయమూర్తి కారాగార ప్రాంగణాన్ని సందర్శించి, అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తిని కారాగార పర్యవేక్షణాధికారి శ మహమ్మద్ ఇర్ఫాన్ ఘనంగా సత్కరించారు. సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖైదీల కోసం సాంస్కృతిక



కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే వివిధ క్రీడా, వ్యాసరచన తదితర పోటీలలో ప్రతిభ కనబరిచిన ఖైదీలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లీగల్ అడ్వకేట్లు, సోషల్ వర్కర్లు, జిల్లా కారాగార వైద్యాధికారి శ్రీ రోషన్ మియాన్, జైలర్లు ఎన్. గణేష్, సిహెచ్. వేణు, డిప్యూటీ జైలర్ బి. గోపయ్య నాయక్ మరియు కారాగార సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్‌ఎంసీ ఎన్నికలు రద్దు

**డబ్బుల పంపిణీ ఆరోపణలపై చర్య.. కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి నిర్ణయం**



కడప, అక్టోబర్ 2: కలసపాడు మండలంలోని తెల్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొండపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో నిర్వహించాల్సిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రద్దు చేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి డబ్బుల పంపిణీ జరిగినట్లు వచ్చిన ఆరోపణలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి ప్రలోభాలకు, అక్రమాలకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు. విద్యాసంస్థలకు సంబంధించిన ఎన్నికల్లో నైతిక విలువలు, నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. డబ్బుల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు లేదా ఇతర అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులు అందిన పక్షంలో వెంటనే విచారణ చేపడతామని కలెక్టర్ హెచ్చరించారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత ఎన్నికలను రద్దు చేయడంతో పాటు బాధ్యులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల విశ్వసనీయతను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీలు విద్యా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగడం అత్యంత అవసరమని అన్నారు. తల్లిదండ్రులు, అభ్యర్థులు, స్థానిక ప్రజలు ఎన్నికల ప్రక్రియను గౌరవించి సహకరించాలని కోరారు.విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఎన్నికల నిర్వహణ అధికారులు ఎన్నికల ప్రక్రియపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దశలో పారదర్శకత పాటిస్తూ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి వివాదాలకు తావు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోందని అధికారులు తెలిపారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ ద్వారా విద్యా సంస్థల్లో ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు.




# తిరుమలలో వాహనాల తనిఖీలు

**ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేక చర్యలు**

**ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాలతో తనిఖీలు**

**నిబంధనలు పాటించాలని సూచన**

తిరుమల, అక్టోబర్ 2: తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుమలలో ప్రత్యేక వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. రహదారి భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ లక్ష్యంగా చేపట్టిన ఈ తనిఖీలో పోలీసు అధికారులు వివిధ ప్రాంతాల్లో వాహనాలను పరిశీలించారు. ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులను గుర్తించారు. అవసరమైన పత్రాలు లేకుండా వాహనాలు నడపడం, భద్రతా నియమాలను పాటించకపోవడం వంటి ఉల్లంఘనలను గుర్తించి సంబంధిత వాహనదారులకు జరిమానా చలాన్లు విధించారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు సూచనల మేరకు తిరుమలకు వచ్చే భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. రహదారులపై ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. వాహనదారులు చెల్లుబాటు అయ్యే పత్రాలు వెంట ఉంచుకోవడంతో పాటు రహదారి భద్రతా నియమాలను



తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు. వేగ పరిమితులను గౌరవించడం, సురక్షితంగా వాహనాలు నడపడం, ఇతర ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకోవడం అవసరమని తెలిపారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు కూడా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

తిరుమలలో రోజురోజుకు పెరుగుతున్న వాహన రద్దీ నేపథ్యంలో ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో అదనపు పర్యవేక్షణ ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను సజావుగా నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేస్తున్నామని వివరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పోలీసు అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. రహదారి భద్రత అందరి బాధ్యత అని, ప్రజల సహకారంతో ప్రమాదరహిత వాతావరణాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## నేరాల నియంత్రణకు డ్రోన్ నిఘా

బాపట్ల, అక్టోబర్ 2 :జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు మరింత ప్రాధాన్యత ఇస్తూ బాపట్ల జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నేరాలకు అవకాశమున్న ప్రాంతాలపై డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ అనుమానాస్పద కదలికలను గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. జిల్లాలో నేరాలు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. డ్రోన్ కెమెరాల సహాయంతో విస్తృత ప్రాంతాలను ఒకేసారి పరిశీలిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నారు. ప్రజల భద్రతకు ఎలాంటి ముప్పు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు ఈ విధానం ఉపయోగపడుతోందని అధికారులు తెలిపారు.



# నన్ను ఆంధ్ర బిడ్డగా భావించండి

**మదనపల్లెలో కొత్త వ్యవసాయ అధ్యాయం**

**వ్యవసాయానికి ఏఐ.. డ్రోన్లు.. రోబోటిక్స్**

**రైతులే పొలాలకు సీఈఓలు కావాలి**

**చంద్రబాబు విజన్‌కు అంబానీ కితాబు**

మదనపల్లె:ఆంధ్ర భూమి.. సువర్ణ భూమి.. నన్ను ఆంధ్ర బిడ్డగా భావించండి. రాష్ట్రానికి నేనేం చేయగలనో గైడ్ చేయాలి అని సీఎం చంద్రబాబును రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ కోరారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లెలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులను వారి పొలాలకు సీఈఓలుగా తీర్చిదిద్దేలా ఈ సంస్థ పనిచేయాలని ఆకాంక్షించారు. కృత్రిమ మేధస్సు, డ్రోన్లు, రోబోటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, గ్రీన్‌హౌస్ టెక్నాలజీ వంటి ఆధునిక సాంకేతికతలను సంప్రదాయ వ్యవసాయ జ్ఞానంతో అనుసంధానించాలని అన్నారు. చీడపీడల ముందస్తు




గుర్తింపు, పంటల పర్యవేక్షణ, నీరు-పోషకాల సమర్థ వినియోగం, మార్కెట్‌లో పంటను విక్రయించే సరైన సమయం వంటి అంశాల్లో ఏఐ రైతులకు ఉపయోగపడేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

రైతులను కేవలం ఆహార ఉత్పత్తిదారులుగానే కాకుండా ఇంధన భద్రతలోనూ భాగస్వాములుగా తీర్చిదిద్దే అవకాశం ఉందని అనంత్ అంబానీ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు రూ.1 లక్ష కోట్ల వరకు పెట్టుబడులు పెట్టే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, ఈ ప్రాజెక్టుల ద్వారా 3 లక్షలకు పైగా ఉద్యోగాలు, రాష్ట్రానికి సుమారు రూ.60 వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. జియోతో కలిసి ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శిక్షణా కార్యక్రమాలను భారతీయ భాషల్లో కోట్లాది మంది రైతులకు చేరువ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో వర్చువల్ తరగతి గదులు ఏర్పాటు చేసి గ్రామీణ యువతను డిజిటల్ వ్యవసాయ విస్తరణ కార్యకర్తలుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఇప్పటికే జియో కృషి వేదిక, జామ్‌నగర్‌లో బయో-అగ్రి, బయోఎనర్జీ పరిశోధన కేంద్రం ద్వారా అభివృద్ధి చేస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ సంస్థతో పంచుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

వ్యవసాయాన్ని యువత గర్వంగా ఎంచుకునే వృత్తిగా మార్చేందుకు నైపుణ్యాలు, సాంకేతికత, వ్యాపార అవకాశాలు అందుబాటులోకి రావాలని అనంత్ అంబానీ అన్నారు. పశుపోషణ, వ్యవసాయం, బయోఎనర్జీ రంగాలను అనుసంధానించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కొత్త ఉపాధి, సంపద సృష్టించే అవకాశాలున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ ఎనర్జీ నుంచి అధునాతన తయారీ వరకు రిలయన్స్ పలు రంగాల్లో భాగస్వామ్యం అవుతోందని పేర్కొన్నారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు వ్యూహాత్మక పెట్టుబడులు, డిజిటల్ సామర్థ్యాలు, సాంకేతిక నైపుణ్యం, పరిశ్రమల భాగస్వామ్యాల ద్వారా మద్దతు కొనసాగిస్తామని చెప్పారు. రైతుల జీవితాల్లో సాంకేతికత, ఆదాయం, గౌరవం, అవకాశాలకు కొత్త మార్గాలు తెరవడమే ఈ సంస్థ లక్ష్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.




# రైతన్నలకు రాజముద్ర పుస్తకం భరోసా

**బి రాజేరులో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ**

**పల్లె పండగ 3.0 కార్యక్రమం**

**శాఖల వారిగా అధికారులతో సమీక్ష**

**మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు**

గజపతినగరం, బొండపల్లి, అక్టోబర్ 2: రైతన్నలకు రాజముద్ర పుస్తకం భరోసాను కలిగిస్తుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. బోండపల్లి మండలం బి రాజేరు గ్రామంలో 875 మంది రైతులకు ప్రభుత్వ రాజముద్ర తో కూడిన పాస్ పుస్తకాలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమానికి ముందు బి రాజేరు గ్రామంలో 3.0 పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 61.5 లక్షల రూపాయలతో నిర్మించనున్న రోడ్లకు శంకుస్థాపన చేశారు. పల్లెటూర్లే పట్టణాలకు పట్టుకొమ్మలని, అందుకే పల్లెలను అభివృద్ధి పరచటానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా పల్లె పండుగను నిర్వహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లెలకు ప్రత్యేకమైన ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద జరిగిన సమావేశంలో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యక్రమాలను పరిశీలించారు. జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల ఆవిష్కరించారు శాఖల వారీగా అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం రైతుల ఫోటోల స్థానంలో జగన్ రెడ్డి ఫోటో వేసుకోవడంతో రైతులు



ఆందోళన చెందారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రీ సర్వే చేయించి ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందించడంతో రైతుల్లో ధైర్యం కలిగిందన్నారు. ఇందులో భాగంగా గ్రామంలో 875 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడం జరిగిందని, ఫోటో వివరాలు, వ్యక్తిగత వివరాలు, సరిహద్దు వివరాలు సరిచూసుకొని తప్పులు ఉన్నట్లయితే రెవిన్యూ అధికారులకు తెలియజేయాలన్నారు. ఎలినీనో ప్రభావంతో రైతులకు వరి వేసే సమయం ముగిసిందని, పెసర, మినుము వంటి పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. ప్రస్తుత కాలానుకూలంగా ఆర్ఎన్ఆర్ వరి రకం మాత్రమే సాగు చేయటానికి వీలు పడుతుందని, అవసరమైతే రైతన్నల కోరిక మేరకు ఆ విత్తనాలను అందుబాటులోకి తీసుకురావాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగులు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను సకాలంలో అందించాలని ఆదేశించారు. గ్రామంలో వీధిలైట్లు సమస్యను విద్యుత్ శాఖ అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తప్పనిసరిగా ప్రస్తుతం 14 సంవత్సరాల బాలికలకు వేస్తున్న హెచ్ పి.వి వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని, తద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్య సిబ్బంది ఈ వ్యాక్సిన్ పై అవగాహన కల్పించి 100% పూర్తయ్యాలా చేయాలని సూచించారు. పారిశుద్ధ్యం మెరుగుదలకు కృషి చేయడం ద్వారానే ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని ప్రతి ఒక్కరు కూడా శుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎస్ సుధా సాగర్, ఏఎంసీ చైర్మన్ పి వి వి గోపాలరాజు, తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ రాపాక అచ్చం నాయుడు, టిడిపి నాయకులు ఈదుపల్లి కృష్ణ, పాసెల సీతారామ్మూర్తి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



## భారత ప్రధాని శ్రీ నరేంద్రమోదీ ప్రజాసేవకు 25 ఏళ్లు

**ఘనంగా 'సేవా సంకల్ప్ అభియాన్' -మొక్కలు నాటిన మంత్రి కొలుసు పార్థసారథి**

ఏలూరు/నూజివీడు, అక్టోబరు 02: నూజివీడు పట్టణంలోని న్యూ ఎంప్లాయిస్ కాలనీ ఎన్టీఆర్ పార్కులో శుక్రవారం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా గౌరవ భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ ప్రజాజీవితంలో, ప్రజాసేవలో విజయవంతంగా 25 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా 'సేవా మేరా యోగ్ దాన్' పేరిట మంత్రి కొలుసు పార్థసారథి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రధాని శ్రీ నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు దూరదృష్టి, ఎంతో అనుభవం ఉన్ననాయకులు ప్రజాసేవలుపట్ల చూపుతున్న నిబద్ధతను, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయ్యాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటి, సంరక్షించే కార్యక్రమాన్ని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్- చైర్మన్ మరియు నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, మున్సిపాలిటీ కమీషనరు కె.పీరయ్య,కూటమి నాయకులు పాల్గొన్నారు.




# దండకం కూడా నోచుకోని మహాత్ముని విగ్రహాలు

ఏలూరు, అక్టోబర్ 2, ఏలూరు జిల్లా కామవరపుకోట మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా జాతిపిత మహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలు ఉన్నాయి. శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి అయినప్పటికీ అధికారులు గానీ, విగ్రహాలు నెలకొల్పిన వారు కానీ, స్థానికులు కానీ దండకూడా వేయకపోవడం పట్ల ఎంపీడీవో కార్యాలయం సాక్షిగా మహాత్మునికి అవమానం జరిగినట్లుగా అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వయంగా ఎంపీడీవో కార్యాలయం గేటు ఎదురుగా ఉన్నప్పటికీ అధికారులు ఎవరూ స్పందించకపోవడం మహాత్మునికి జరిగిన అవమానంగా భావిస్తున్నామన్నారు. ఇది ఇలా ఉండగా మండలంలోని తడికలపూడిలో గాంధీ గారి పేరిట మీద ఏకంగా గాంధీ చౌక్ ఉంది. అయితే ఆ ప్రాంతంలో ఉన్న మహాత్ముని విగ్రహానికి మధ్యాహ్నం మూడు అయినప్పటికీ ఏ ఒక్కరు దండ వేయకపోవడం బాధను కలిగిస్తుందన్నారు. ఇదిలా ఉండగా గాంధీ జయంతి సందర్భంగా మద్యం, మాంసం దుకాణాలు మూసివేయాలనే నిబంధన ఉన్నప్పటికీ మండలంలో అనేక మద్యం గొలుసు (బెల్ట్) దుకాణాలతో పాటు, మాంసం విక్రయ కేంద్రాలు కూడా తెరిచి ఉండటం బాధాకరమని, అధికారులు చూచి చూడనట్లు వ్యవహరించటంతోనే ఇటువంటి పరిణామాలు జరుగుతున్నాయని మహాత్మ గాంధీ అభిమానులు పేర్కొన్నారు. అయితే సోషల్ మీడియా వేదికగా మహాత్మునికి జరుగుతున్న అవమానాన్ని పలువురు ప్రశ్నించగా స్థానికులు కొందరు స్పందించి మహనీయుని విగ్రహాలకు దండలు వేయడం జరిగింది.

# నాటి యువగళం హామీ...నేడు నెరవేరింది ఇలా!

**పాదయాత్రలో రైతుల చూసి చలించిపోయిన లోకేష్**

**వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చిన లోకేష్**

**కడప వేదికగా నాడు మిషన్ రాయలసీమ ప్రకటన**

**నేడు మదనపల్లెలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం**

అమరావతి: రాయలసీమను ఉద్యానవన పంటల హబ్‌గా తీర్చిదిద్దుతామంటూ 2023లో యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేశ్ ప్రకటించారు. మిషన్ రాయలసీమలోని కీలక అంశాలకు అనుగుణంగా ఇప్పుడు గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం చుట్టారు. 2023 జూన్ 7న కడపలో మిషన్ రాయలసీమను ప్రకటించిన సందర్భంగా లోకేశ్ రాయలసీమలో ఉద్యాన పంటల విస్తరణ, పరిశోధనా కేంద్రాలు, డ్రిప్ ఇరిగేషన్, ఫుడ్ ప్రాసెసింగ్, పల్పింగ్ యూనిట్ల ఏర్పాటుపై ప్రణాళికలను వెల్లడించారు. తాజాగా మదనపల్లె వేదికగా గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగడంతో ఆ ప్రణాళికలు మరో దశలోకి వెళ్లాయి. మొత్తం దాదాపు రూ.లక్ష కోట్ల పెట్టుబడి ప్రణాళికలో ప్రభుత్వ పెట్టుబడి రూ.40,352 కోట్లు కాగా, ప్రైవేటు రంగం నుంచి సుమారు రూ.60 వేల కోట్ల పెట్టుబడులను సమీకరించనున్నారు.

గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌లో సాగునీరు, ఉద్యాన అభివృద్ధి, గ్రామీణ రహదారులు, లాజిస్టిక్స్, పంటల అనంతర మౌలిక వసతులు, ప్రాసెసింగ్, ఎగుమతులను సమగ్రంగా అనుసంధానించే విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వ పెట్టుబడుల్లో సాగునీటికి రూ.20,884 కోట్లు, ఉద్యాన రంగానికి రూ.14,906 కోట్లు, గ్రామీణ రహదారులకు రూ.4,562 కోట్లు కేటాయించినట్లు ప్రణాళికల్లో పేర్కొన్నారు. పది జిల్లాల్లో 201 క్లస్టర్లు, 303 మండలాలు, 5,869 గ్రామాలను ఈ ప్రాజెక్టు పరిధిలోకి తీసుకురానున్నారు. మామిడి, టమాటా, అరటి, దానిమ్మ, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో తదితర అధిక



విలువైన ఉద్యాన పంటల ఉత్పత్తితో పాటు ప్రాసెసింగ్, కోల్డ్‌చెయిన్, మార్కెటింగ్, ఎగుమతులపై దృష్టి పెట్టనున్నారు.

సీడ్ టు షిప్‌మెంట్ విధానంలో రైతుకు విత్తనం నుంచి పంట ఎగుమతి వరకు అవసరమైన మద్దతు అందించడమే హబ్ లక్ష్యంగా ప్రభుత్వం చెబుతోంది. దీంతో రాయలసీమలో ఉద్యాన సాగు విస్తీర్ణం, ఉత్పాదకత, ప్రాసెసింగ్ సామర్థ్యం, ఎగుమతులు పెంచే దిశగా మౌలిక వసతులు ఏర్పడే అవకాశం ఉంది. గతంలో రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చాలని ప్రకటించిన మిషన్ రాయలసీమలోని పరిశోధన, డ్రిప్ ఇరిగేషన్, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రాసెసింగ్ వంటి అంశాలు ప్రస్తుత ప్రణాళికలోనూ కనిపిస్తున్నాయి. మొత్తంగా రైతు పొలం నుంచి మార్కెట్, అక్కడి నుంచి అంతర్జాతీయ మార్కెట్ వరకు అనుసంధానం బలోపేతమైతే రాయలసీమను దేశంలోనే కీలకమైన ఉద్యాన ఉత్పత్తి, ప్రాసెసింగ్, ఎగుమతి కేంద్రంగా అభివృద్ధి చేసే లక్ష్యానికి ఊతం లభించనుంది.



## గాంధీ ఆశయాలే దేశానికి మార్గదర్శకం

**గాంధీ హిల్‌పై ఘనంగా 157వ గాంధీ జయంతి వేడుకలు**

మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, సేవా మార్గాలను నేటి తరానికి చేరువ చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భారత ప్రభుత్వ మాజీ కేంద్ర విజిలెన్స్ కమిషనర్ కె.వి. చౌదరి అన్నారు. గాంధీ హిల్ ఫౌండేషన్, ఏపీ గాంధీ స్మారక నిధి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ గాంధీ హిల్‌పై 157వ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాంధీ హిల్ ఫౌండేషన్, ఏపీ గాంధీ స్మారక నిధి చైర్మన్ డా. గాంధీ పి.సి. కాజా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కె.వి. చౌదరి మాట్లాడుతూ... గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బి.ఎస్. మూర్తి, గౌరవ అతిథులుగా డి. రామకృష్ణ, డా. జంద్యాల శంకర్, డి. చక్రపాణి, వై. రామచంద్రరావు, డా. తునికుంట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రముఖులు నివాళులర్పించారు. స్వాతంత్రోద్యమంలో గాంధీజీ పోషించిన పాత్రను, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. విద్యార్థుల్లో గాంధేయ భావాలను పెంపొందించేందుకు వారం రోజులుగా నిర్వహించిన కార్యక్రమాలను నిర్వాహకులు వివరించారు. అనంతరం బెలగా భీమేశ్వరరావు రచించిన భూమి నవ్వాలి, డా. జి.వి. పూర్ణచంద్ రచించిన బెజవాడలో గాంధీజీ పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. సత్యం, అహింస, స్వచ్ఛత, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## సత్యం.. అహింసే గాంధీ బాట

**గాంధీ ఆశయాలే ఆచరణకు మార్గం.. స్వచ్ఛ సమాజమే మహాత్ముడికి నివాళి**

**గాంధీ విలువలు నేటికీ స్ఫూర్తిదాయకం.. ఆశయాలను ఆచరించడమే నిజమైన నివాళి**

గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే మహాత్ముడికి నిజమైన నివాళి అని ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం గాంధీనగర్, హోటల్ ఐలాపురం ఎదురుగా రవి రామ్ డిజిటల్స్ కార్యాలయం వద్ద మా మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని... ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత వంటి మహాత్మా గాంధీజీ చూపిన విలువలు నేటి సమాజానికి కూడా ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో అహింసా మార్గంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.

గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలను కేవలం జయంతి రోజున స్మరించుకోవడం కాకుండా, వాటిని నిత్య జీవితంలో ఆచరించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మా మిత్ర మండలి చింతల రామారావు (బాబి), తోపాటు మాజీ కార్పొరేటర్లు, వివిధ పార్టీ ల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థి షేక్ చాన్ బాబు

కామవరపు కోట, అక్టోబర్ 2: మండలంలోని జీలకర్రగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 6 వ తరగతి కి చెందిన విద్యార్థి షేక్ చాన్ బాబు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థాయిలో పాఠశాల , కళాశాల విద్యార్థులకు జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో 'మహాత్మా గాంధీ సత్యం అహింసా విధానాలు - నేటి పరి స్థితులు ' అనే అంశంపై నిర్వహించిన ఆన్లైన్ చిత్ర లేఖనం పోటీ లో ప్రతిభ కనబరిచి పాఠశాల కు గర్వకారణంగా నిలిచాడు. విజేతలకు పెదనింద్రకొలను మహాత్మా గాంధీ భవనం లో జరిగిన వేడుకలో సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాద్ రాజు చాన్ బాబు కు ప్రశంసాపత్రం, మెమెంటోతో పాటు బహుమతులను అందజేసి అభినందించారు.

చాన్ బాబు సాధించిన విజయాన్ని, విద్యార్థికి మార్గదర్శకత్వం అందించిన గైడ్ టీచర్ పి. నాగరాజు మరియు అధ్యాపకుల కృషిని పాఠశాల ప్రధానోపాధ్యాయిని వి. భారతీదేవి, ఎస్ఎంసి సభ్యులు గ్రామస్తులు అభినందించారు.



## హాస్టల్ వార్డెన్ అంజనాకు స్వర్ణాంధ్ర అవార్డు

కామవరపుకోట, సెప్టెంబర్ 2: గాంధీ జయంతి సందర్భంగా స్థానిక సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ అంజనాకు ఏలూరు కలెక్టర్ వెట్రి సెల్వి శుక్రవారం స్వర్ణాంధ్ర అవార్డును అందజేశారు. వసతి గృహ పరిసరాలను, వంటశాలను, విద్యార్థుల గదులను పరిశుభ్రంగా ఉంచడంతో జిల్లాస్థాయిలో అందజేసే స్వర్ణాంధ్ర అవార్డును కలెక్టర్ అందించినట్లు తెలిపారు. బాలికల హాస్టల్ కావడంతో విద్యార్థులు పట్ల ప్రత్యేకమైన అంకితభావంతో విధులు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవార్డు రావటం సంతోషంతో పాటు విధుల నిర్వహణలో మరింత బాధ్యతను పెంచిందని అంజన తెలిపారు. వార్డెన్ అంజనాకు అవార్డు రావడం పట్ల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అంజనా కు అభినందనలు తెలిపారు.

# పోరాటాల పుట్టినిల్లు మదనపల్లె

**సీమకు కొత్త వ్యవసాయ శకం**

**సీమ రూపురేఖలు మార్చే హార్టికల్చర్ హబ్**

**రైతు ఆదాయమే లక్ష్యం.. గ్లోబల్ మార్కెట్లే గమ్యం**

**యువగళం ఆలోచనకు హబ్‌తో కార్యరూపం**

**ISA, GHH శంకుస్థాపన కార్యక్రమంలో లోకేష్**

మదనపల్లె: హైదరాబాద్‌లో ఐఎస్‌బి తరహా మ్యాజిక్ ఇప్పుడు రాయలసీమలో జరగబోతుంది. ఇక్కడకు రాబోయే గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వ్యవసాయరంగ రూపురేఖలు మార్చబోతోందన్నారు, మంత్రి లోకేష్. మదనపల్లెలో ×ూూ, +ుఱఱ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో కలసి మంత్రి లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... విత్తనం దగ్గర నుండి, ఉత్పాదకత, కోల్డ్ స్టోరేజ్, ప్యాకేజింగ్, యాంత్రీకరణ, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ వరకు ఇక్కడ రీసెర్చ్ జరుగుతుంది. ఇక్కడ పండించిన పండ్ల ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేసినప్పుడే మన రైతులకు లాభం వస్తుంది. హార్టికల్చర్ హబ్ లక్ష్యం రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే. మనం కేవలం ఇతర రాష్ట్రాలకు కావాల్సిన వెరైటీలే కాకుండా ఇతర దేశాలకు అవసరమైన రకాల పంటలు కూడా పండించాలి. అందుకు అనుగుణంగా మామిడి, అరటి, టమాటా, దానిమ్మ, ఖర్జూరం, డ్రాగన్ ఫ్రూట్, పుచ్చకాయ, నిమ్మ, స్వీట్ ఆరెంజ్, అవకాడో, ఆపిల్, బెర్రీస్ వంటి ప్రతి వెరైటీకి సంబంధించి రీసెర్చ్ జరగాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

త్యాగానికి, పోరాటానికి పుట్టినిల్లు మదనపల్లె. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో గాంధీజీ మదనపల్లెకు వచ్చారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే అత్యధిక విరాళాలు ఇచ్చింది మదనపల్లె ప్రజలు. బ్రిటిష్ వారి అరాచకానికి వ్యతిరేకంగా పోరాడి లాఠీ దెబ్బలు తిన్నది బీటీ కాలేజీ విద్యార్థులేనని చెప్పుకొచ్చారు. రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన జన గణ మన గేయాన్ని బెంగాలీ నుండి ఇంగ్లీషులోకి అనువదించింది బీటీ కాలేజీలోనే. జన గణ మనకు ట్యూన్ కట్టింది కూడా మన బీటీ కాలేజీలోనే. ఎంతో గొప్ప చరిత్ర ఉన్న పుణ్యభూమి మదనపల్లె అని మంత్రి లోకేష్ కొనియాడారు.

రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధిపై మహాత్మా గాంధీజీ చూపిన దృష్టిని గుర్తు చేసుకుంటూ మంత్రి నారా లోకేష్ రాయలసీమ రైతుల సమస్యలను ప్రస్తావించారు. చంపారన్, ఖేడా సత్యాగ్రహాలతో పాటు స్వదేశీ ఉద్యమం, గ్రామ స్వరాజ్యం ద్వారా రైతు, గ్రామీణ సమాజం బలోపేతానికి గాంధీజీ కృషి చేశారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో యువగళం పాదయాత్రలో రాయలసీమ రైతులను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నానని తెలిపారు. 124 రోజుల పాటు 44 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1,587 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన సమయంలో రైతుల నుంచి తీసుకున్న ఫీడ్‌బ్యాక్ ఆధారంగానే 2023 జూన్ 7న కడపలో మిషన్ రాయలసీమను ప్రకటించానని చెప్పారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్ది రైతుల ఆదాయం పెంచడమే ఆ ఆలోచనలో ప్రధాన లక్ష్యమని వివరించారు. మిషన్ రాయలసీమలో భాగంగా సాగునీరు, మైక్రో ఇరిగేషన్, పండ్ల తోటల విస్తరణ, ప్రాసెసింగ్, కోల్డ్ చైన్, మార్కెటింగ్, ఎగుమతులపై దృష్టి పెట్టాలని అప్పట్లో ప్రతిపాదించినట్లు లోకేష్ పేర్కొన్నారు. ప్రస్తుతం రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్ల పెట్టుబడి ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మూడు దశల్లో అమలు కానున్న ఈ ప్రాజెక్టులో ప్రభుత్వ మౌలిక వసతుల కోసం రూ.40,352 కోట్లు, ప్రైవేట్ పెట్టుబడులుగా సుమారు రూ.60 వేల కోట్లను సమీకరించే ప్రణాళిక ఉంది. 10 జిల్లాల్లో 201 క్లస్టర్లు, 303 మండలాలు, 5,869 గ్రామాలను అనుసంధానిస్తూ సాగునీరు, డ్రిప్ ఇరిగేషన్, రహదారులు, కోల్డ్ స్టోరేజీలు, ప్యాక్‌హౌస్‌లు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతి మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

రాయలసీమ వ్యవసాయ రంగానికి పరిశోధన, సాంకేతికతను అనుసంధానించేందుకు మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటుకు కూడా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఏఐ, ప్రెసిషన్ ఫార్మింగ్, స్మార్ట్ ఇరిగేషన్, పంటల పర్యవేక్షణ, పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్‌మెంట్, మార్కెట్ ఇంటెలిజెన్స్ వంటి అంశాల్లో పరిశోధన, శిక్షణకు ఈ సంస్థను వేదికగా తీర్చిదిద్దే ప్రతిపాదన ఉంది. ఈ నేపథ్యంలో మిషన్ రాయలసీమలో ప్రతిపాదించిన ఉద్యాన రంగ అభివృద్ధి ఆలోచనలకు హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వంటి ప్రాజెక్టులు తదుపరి దశగా నిలుస్తున్నాయని లోకేశ్ పేర్కొన్నారు.



# సిద్ధార్ధను మేయర్‌గా చేయండి

**సిద్ధార్థకు మేయర్ పదవి ఇవ్వండి**

**విజయవాడకు యువ మేయర్**

**మేయర్ రేసులో బొండా సిద్ధార్థ**

**సిద్ధార్థకు మేయర్ ఛాన్స్ ఇవ్వాలి**

**రజక సంఘాల ఏకగ్రీవ తీర్మానం**

**చంద్రబాబు, లోకేశ్‌కు రజక సంఘాల విజ్ఞప్తి**




విజయవాడ నగర మేయర్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బొండా సిద్ధార్థకు అవకాశం కల్పించాలని నగరంలోని రజక సంఘాల ఉమ్మడి వేదిక ఏకగ్రీవంగా తీర్మానించింది. శుక్రవారం దుర్గాపురంలోని 27వ డివిజన్ రజక కళ్యాణ మండపంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రజక సంఘాల నాయకులు ఈ మేరకు డిమాండ్ చేశారు. విజయవాడ రాష్ట్రంలో కీలక నగరమని, అమరావతి రాజధాని ప్రాంతానికి సమీపంలో ఉన్న నగరాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, పార్కులు, వీధి దీపాలు, తాగునీరు, మౌలిక వసతుల వంటి సమస్యల పరిష్కారానికి ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేసే సమర్థవంతమైన నాయకత్వం అవసరమని తెలిపారు. యువ, విద్యావంతుడైన బొండా సిద్ధార్థకు నగర మేయర్‌గా అవకాశం కల్పిస్తే విజయవాడ అభివృద్ధికి కొత్త ఆలోచనలు, ఆధునిక ప్రణాళికలు తీసుకురాగలరని అభిప్రాయపడ్డారు. విదేశాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ బొండా సిద్ధార్థ గత కొంతకాలంగా రాజకీయ, సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని రజక సంఘాల నాయకులు తెలిపారు. ఆయన తండ్రి, ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు రాజకీయ ప్రస్థానంలో సుమారు 15 ఏళ్లుగా కీలకంగా పనిచేస్తూ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలతో మమేకమయ్యారని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు, పేద, నిరుపేద కుటుంబాలకు ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాల్లో ఆయన భాగస్వామిగా ఉన్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్న పీ-4 విధానం ద్వారా పేద కుటుంబాలకు జీవనోపాధి కల్పించే కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు. అన్ని వర్గాలను కలుపుకొని నగర సమస్యలను తెలుసుకుని పరిష్కరించే సామర్థ్యం ఉన్న యువ నాయకత్వం విజయవాడకు అవసరమని వారు పేర్కొన్నారు.

మంత్రి నారా లోకేశ్ యువతను రాజకీయాల్లోకి ప్రోత్సహిస్తూ యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ మేయర్ అభ్యర్థిగా బొండా సిద్ధార్థకు అవకాశం కల్పించాలని రజక సంఘాల తరపున సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌ను కోరుతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ మేరకు వినతిపత్రం సమర్పించడంతో పాటు అపాయింట్‌మెంట్ తీసుకుని తమ విజ్ఞప్తిని వ్యక్తిగతంగా వివరించనున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో నగరంలోని వివిధ సామాజిక సంఘాలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులను కలిసి తమ అభిప్రాయాన్ని తెలియజేస్తామని వెల్లడించారు. విజయవాడకు ఆధునిక రూపం తీసుకురావడానికి యువ, విద్యావంతమైన నాయకత్వానికి అవకాశం కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని, బొండా సిద్ధార్థకు మేయర్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని వారు మరోసారి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రజక సంఘాల నాయకులు కొండపల్లి రూప్‌కుమార్ (నాని), నయినవారపు చలం, భవిరి సింహాచలం, వాల్తేరు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# గాంధేయ మార్గంలోనే సమాజ ప్రగతి

**సత్యం, అహింసే గాంధీజీ బోధనలు**

**స్వచ్ఛ సమాజమే బాపూజీకి నివాళి**

**స్వచ్ఛ భారత్‌తో గాంధీజీ కల సాకారం**

**గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతిజ్ఞ**

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కస్తూరిబాయిపేట గాంధీ బొమ్మ సెంటర్, సత్యనారాయణపురం శివాజీ కేఫ్ సెంటర్, పైపుల రోడ్డులోని గాంధీజీ విగ్రహాల వద్ద ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు, మిఠాయిలు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని సత్యాగ్రహం, అహింసా మార్గాలతో ముందుకు నడిపించారని, ఆయన శాంతి, సత్యం, అహింసా సిద్ధాంతాలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని బొండా ఉమా పేర్కొన్నారు.

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, పరిశుభ్రమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని బొండా ఉమా అన్నారు. గ్రామాలు, డివిజన్లు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. గాంధీజీ ఆశయాలను సాకారం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్, రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. స్వచ్ఛమైన పరిసరాలు, పరిశుభ్రమైన నగరం నిర్మించడమే గాంధీజీకి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. భావితరాలకు గాంధీజీ శాంతి, సత్యం, అహింసా సిద్ధాంతాలను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పైపుల రోడ్డులో గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చర్యలు తీసుకున్నామని, అనంతరం అప్పటి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించిన విషయాన్ని బొండా ఉమా గుర్తు చేసుకున్నారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది గాంధీజీ జయంతి సందర్భంగా విగ్రహానికి నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. గాంధీజీ ఆశయాల సాధనకు కృషి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, ఇన్‌చార్జులు, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గంగాతీరంలో విదేశీ భక్తులు

**గయకు విదేశీ భక్తుల రాక.. పూర్వీకులకు పిండ ప్రదానం**

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. భారతీయ ఆధ్యాత్మికతపై ఆసక్తి**

పితృదేవతలకు పిండ ప్రదానం చేసేందుకు భారతీయులు పవిత్ర క్షేత్రాలను సందర్శించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. అయితే ఈ ఆధ్యాత్మిక సంప్రదాయంపై విదేశీయుల ఆసక్తి కూడా పెరుగుతోంది. బీహార్‌లోని గయకు జర్మనీ, ఘనా, ఉక్రెయిన్, రష్యా దేశాలకు చెందిన పలువురు విదేశీ భక్తులు చేరుకుని తమ పూర్వీకులకు పిండ ప్రదానం చేశారు. భారతీయ సంప్రదాయాలపై తమకున్న ఆసక్తిని చాటుతూ పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. గయలోని పవిత్ర ప్రాంతాల్లో పూజారుల సూచనల మేరకు విదేశీ భక్తులు తర్పణం, పిండ ప్రదానం తదితర కార్యక్రమాలను సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. తమ పూర్వీకుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులు అర్పించారు. విదేశాల నుంచి వచ్చిన భక్తులు గయలో ప్రత్యేక పూజలు నిర్వహించడం స్థానికంగా ఆసక్తిని కలిగించింది. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక విశ్వాసాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరుగుతోందనడానికి ఈ ఘటన మరో ఉదాహరణగా నిలిచింది. దీనికి సంబంధించిన దృశ్యాలు, వీడియోలు సోషల్ మీడియాలోనూ వైరల్‌గా మారాయి. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు చెందిన భక్తురాలు ఒలెక్సాండ్రా మాట్లాడుతూ.. గయలో తమకు లభించిన ఆతిథ్యంపై సంతోషం వ్యక్తం చేశారు. పిండ ప్రదాన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు ఎంతో చక్కగా ఉన్నాయని తెలిపారు. పూర్వీకుల కోసం ప్రార్థించే అవకాశం లభించడం ఎంతో ఆనందంగా ఉందని, గయకు వచ్చి ఈ ప్రత్యేకమైన ఆధ్యాత్మిక అనుభూతిని పొందడం సంతోషంగా ఉందని చెప్పారు. విదేశీ భక్తులు భారతీయ సంప్రదాయాలను ఆచరిస్తూ పూర్వీకులను స్మరించుకోవడం గయలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# ఆసుపత్రికే వెళ్లి పెన్షన్ అందించిన ఉద్యోగస్తులు

కామవరపుకోట, అక్టోబర్ 2: ఉద్యోగం అంటే ప్రజా సేవ అని రావికంపాడు, ఆడమిల్లి సచివాలయ సిబ్బంది నిరూపించారు. రావికంపాడు సచివాలయ పరిధిలో షేక్ సయ్యద్ బాజీ గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విలేజ్ సర్వేయర్ కె. అనిల్ కుమార్ స్వయంగా శుక్రవారం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి షేక్ సయ్యద్ బాజీకి నెలవారీ పెన్షన్ ను అందజేశారు. అలాగే ఆడమిల్లికి చెందిన పారేపల్లి సూరాచారి జంగారెడ్డిగూడెం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సచివాలయ ఉద్యోగి నవీన్ జంగారెడ్డిగూడెం వెళ్లి పెన్షన్ సొమ్మును అందజేశారు. ఆపత్కాలంలో ఆసుపత్రిలో ఉన్న సమయంలో అవసరానికి పెన్షన్ డబ్బులు అందించిన ఉద్యోగస్తులకు ఆయా కుటుంబాల వారు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా గ్రామాల మాజీ సర్పంచులు గూడపాటి కేశవరావు, వేముల శ్రీను మరియు ఈ విషయం తెలిసిన ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# స్వచ్ఛత పరుగులు..



**విజయవాడలో స్వచ్ఛథాన్ గ్రాండ్ సక్సెస్**

**23 రాష్ట్రాల నుంచి 10 వేల మంది రన్నర్లు**

**వార్షిక ఉద్యమంగా స్వచ్ఛథాన్**

**ఫిట్‌నెస్.. స్వచ్ఛత.. సామాజిక బాధ్యత**

**రూ.10 లక్షల నగదు బహుమతులు**

విజయవాడ:పరిశుభ్రత, ఫిట్‌నెస్, బాధ్యతాయుతమైన పౌరసత్వంపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్వచ్ఛథాన్--2026 ఘనంగా జరిగింది. అమరావతి రన్నర్స్ సహకారంతో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ రన్‌లో 23 రాష్ట్రాల నుంచి దాదాపు 10 వేల మంది పాల్గొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ.. స్వచ్ఛత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు స్వచ్ఛథాన్‌ను ఇకపై వార్షిక కార్యక్రమంగా కొనసాగిస్తామని ప్రకటించారు. గాంధీ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం రెండో ఏడాదిలోకి అడుగుపెట్టిందని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, పరిశుభ్రమైన రాష్ట్రం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి ప్రారంభమైన రన్ ఎంజీ రోడ్, పోలీస్ కంట్రోల్ రూమ్, వన్‌టౌన్ ఫ్లైఓవర్, వినాయక ఆలయం, సీతమ్మవారి పాదాలు, ప్రకాశం బ్యారేజీ, సీడ్ యాక్సెస్ రోడ్డులోని స్టీల్ బ్రిడ్జి, మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం మీదుగా తిరిగి స్టేడియానికి చేరుకుంది. హాఫ్ మారథాన్ 21.1 కిలోమీటర్లు, 10కె, 5కె విభాగాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువతీ యువకులతో పాటు వృద్ధులు, సాధారణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ వయస్సుల వారు ఒకే వేదికపై పరుగులు తీస్తూ ఫిట్‌నెస్, ఐక్యత, స్వచ్ఛత, సామాజిక బాధ్యతను చాటారు. పురుషులు, మహిళల వివిధ వయో విభాగాల్లో విజేతలకు మొత్తం రూ.10 లక్షల నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ పాల్గొన్నవారితో ఎక్కువ సమయం గడిపారు. విజయవాడ ఉత్సవం, దాని ప్రాముఖ్యత గురించి వివరించారు.

అయితే ఈ కార్యక్రమాన్ని ఎంపీ కేశినేని చిన్ని, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్, కార్పొరేషన్ ఎండీ సునీల్‌కుమార్‌రెడ్డి, పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్‌చంద్ జెండా ఊపి ప్రారంభించారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ టైటిల్ స్పాన్సర్‌గా, టాటా కాపర్ హైడ్రేషన్ భాగస్వామిగా, మెడ్‌స్టార్ హాస్పిటల్స్ ఆరోగ్య భాగస్వామిగా, పృథ్వీ టయోటా లాజిస్టిక్స్ భాగస్వామిగా వ్యవహరించాయి. ఫిట్‌నెస్‌ను స్వచ్ఛత, పర్యావరణ అవగాహన, బాధ్యతాయుతమైన పౌరసత్వంతో అనుసంధానించిన ఈ కార్యక్రమం విజయవాడలో సామాజిక భాగస్వామ్యానికి వేదికగా నిలిచింది. స్వచ్ఛథాన్‌ను వార్షిక ఉద్యమంగా కొనసాగించనున్నట్లు పట్టాభిరామ్ ప్రకటించారు.





## బిగ్‌బాస్ 10లోకి కావ్యశ్రీ.. వైల్డ్‌కార్డ్ ఎంట్రీపై జోరుగా ప్రచారం

బిగ్‌బాస్ తెలుగు పదో సీజన్ ఆసక్తికరంగా సాగుతోంది. సెప్టెంబరు 7న ప్రారంభమైన ఈ రియాలిటీ కార్యక్రమం ఇప్పటికే మూడు వారాలు పూర్తి చేసుకోగా.. నాలుగో వారం కూడా ముగింపు దశకు చేరుకుంది. తొలి వారంలో చైత్ర, రెండో వారంలో కృష్ణుడు ఎలిమినేట్ అయ్యారు. మూడో వారంలో ఎలిమినేషన్ లేకపోవడంతో ఈ వారం డబుల్ ఎలిమినేషన్ ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. వైల్డ్‌కార్డ్ ఎంట్రీలపై ఆసక్తి ఇక ఇంట్లో పోటీని మరింత పెంచేందుకు నిర్వాహకులు ఐదో లేదా ఆరో వారంలో వైల్డ్‌కార్డ్ కంటెస్టెంట్లను రంగంలోకి దించనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో బుల్లితెర నటి కావ్యశ్రీ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. బుల్లితెరపై మంచి గుర్తింపు తెచ్చుకున్న కావ్యశ్రీకి అభిమానుల్లోనూ మంచి ఫాలో యింగ్ ఉంది. దీంతో ఆమె బిగ్‌బాస్ ఇంట్లోకి వైల్డ్‌కార్డ్ ద్వారా అడుగుపెట్టబోతున్నారనే ప్రచారం సోషల్ మీడి యాలో జోరందుకుంది.




## ఓటీటీలోకి 'మహేంద్రగిరి వారాహి'..

అక్కినేని కుటుంబం నుంచి సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి, విభిన్నమైన కథలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు సుమంత్ తాజాగా 'మహేంద్రగిరి వారాహి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. దర్శకుడు సంతోష్ జాగర్లపూడి తెరకెక్కించిన ఈ చిత్రం భక్తి, ఉత్కంఠభరిత అంశాల మేళవిం పుతో రూపొందింది. ఇందులో సుమంత్‌కు జోడీగా ఐశ్వర్య రాజేష్ నటించగా, 'డీజే టిల్లు' ఫేమ్ సిద్ధు జొన్నలగడ్డ కీలక పాత్రలో కనిపించారు. రూ.15 కోట్లకు పైగా వసూళ్లు విభిన్నమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో తెరకెక్కిన 'మహేంద్రగిరి వారాహి' థియేటర్లలో ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందు కుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.15 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు సమాచారం. థియేట్రికల్ ప్రదర్శన పూర్తయిన నేపథ్యంలో ఇప్పుడు డిజిటల్ వేదికపై ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.

## 'తత్వం' మూవీ రివ్యూ.. ఉత్కంఠతో సాగే క్రైమ్ థ్రిల్లర్



గ్రామీణ నేపథ్యంలో సాగే సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ 'తత్వం' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దినేష్ తేజ్, దాస్విక కింతాలి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి అర్జున్ కోలా దర్శకత్వం వహించారు. సుక్కురెడ్డి, ఆనంద్ భారతీ, జబర్దస్త్ కృష్ణ, భోగిరెడ్డి శ్రీనివాస్, ప్రమోదిని తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఎస్కే ప్రొడక్షన్, త్రయాధి ఇషానీ క్రియేషన్స్ పతాకాలపై వంశీ సీమకృతి నిర్మించగా, చైతన్ భరద్వాజ్ సంగీతం అందించారు. మరి ఈ సినిమా ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుందో సమీక్షలో చూద్దాం. కథేంటి? రామాపురా నికి చెందిన మూర్తి, నాగమణి దంపతుల కుమారుడు సుధ. మతిస్థిమితం లేని సుధ వల్ల తల్లిదండ్రుల ప్రాణాలకు ముప్పు ఉందని ఓ జ్యోతి ష్యుడు ముందుగానే హెచ్చరిస్తాడు. అనూ హ్యంగా ఆ దంపతులు మృతి చెందడంతో గ్రామస్థులంతా సుధనే నిందిస్తూ అతడిపై దాడికి దిగుతారు. అదే సమయంలో పెళ్లి చూపుల కోసం గ్రామానికి వచ్చిన కానిస్టేబుల్ కల్యాణ్ (దినేష్ తేజ్)కు ఈ కేసు దర్యాప్తు బాధ్యత అప్పగిస్తారు. అయితే సుధ ఆ నేరం చేయలేదని సౌమ్య (దాస్విక) బలంగా నమ్ముతుంది. మరోవైపు స్థానిక వడ్డీ వ్యాపారి కిషోర్ బాబు మాత్రం సుధనే హత్యలు చేశాడని వాదిస్తూ, కేసును త్వరగా ముగించాలని ఒత్తిడి తెస్తాడు.

## మోహన్‌లాల్‌తో భాగ్యశ్రీ.. మలయాళంలోకి ఎంట్రీ

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న నటి భాగ్యశ్రీ బోర్సే ఇప్పుడు మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఆపరేషన్ గంగా' సినిమాతో ఆమె మాలీవుడ్‌లోకి పరిచయం కానున్నారు. తాజాగా మోహన్‌లాల్‌తో కలిసి దిగిన ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్న భాగ్యశ్రీ.. ఆయనతో కలిసి పనిచేస్తున్న అనుభవాన్ని వివరించారు. 'ఆయన నుంచి ఎంతో నేర్చుకుంటున్నా' మోహన్‌లాల్‌తో కలిసి నటించే అవకాశం రావడం తనకు ఆశీర్వాదంగా భావిస్తున్నానని భాగ్యశ్రీ పేర్కొన్నారు. ప్రతి రోజు షూటింగ్‌లో ఆయనను గమనిస్తూ సినిమా గురించి కొత్త విషయాలు నేర్చుకుంటున్నానని తెలిపారు. ఆయన చూపు ద్వారా సినిమాను మరో కోణంలో చూడగలుగుతున్నానని చెప్పారు. సీనియర్ నటుడితో కలిసి పనిచేయడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభవమని పేర్కొన్నారు.



మోహన్‌లాల్‌పై భాగ్యశ్రీ చేసిన ప్రశంసలు ఆయన అభిమానుల దృష్టిని ఆకర్షించాయి. కొత్త నటి తన సహనటుడి ప్రతిభను, అనుభవాన్ని గౌరవిస్తూ చేసిన వ్యాఖ్యలపై అభిమానులు స్పందిస్తున్నారు. 'ఆపరేషన్ గంగా' నేపథ్యమేంటి? విష్ణు మోహన్ దర్శకత్వం వహిస్తున్న 'ఆపరేషన్ గంగా'లో మోహన్‌లాల్‌తో పాటు భాగ్యశ్రీ బోర్సే, బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు సమాచారం.

## సమంతకు హైకోర్టు రక్షణ..

సినీ తారల పేరు, ఫొటోలు, గొంతు, రూపాన్ని అనుమతి లేకుండా కృత్రిమ మేధ సాయంతో ఉపయోగించి డీప్‌ఫేక్‌లు, మార్ఫింగ్ కంటెంట్ రూపొందించడం ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో నటి సమంత రూత్ ప్రభుకు బాంబే హైకోర్టులో మధ్యంతర ఊరట లభించింది. సమంత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి మాధవ్ జామ్దార్.. ఆమె పేరు, ఫొటో, గొంతు, వ్యక్తిత్వాన్ని అనధికారికంగా ఉ పయోగించిన అభ్యంతరకర కంటెంట్‌ను తొలగించాలని సంబంధిత వేదికలను ఆదేశించారు. డీప్‌ఫేక్‌లు, మార్ఫింగ్ కంటెంట్‌పై చర్యలుతన అనుమతి లేకుండా పలు వెబ్‌సైట్లు, సామాజిక మాధ్యమాలు, కృత్రిమ మేధ వేదికల్లో తన గుర్తింపును ఉ పయోగిస్తున్నారని సమంత పిటిషన్‌లో పేర్కొన్నారు. మార్ఫింగ్ చేసిన ఫొటోలు, డీప్‌ఫేక్ వీడియోలు, కృత్రిమ మేధతో రూపొందించిన గొంతు కంటెంట్, అభ్యంతరకర వీడియోలు, తన గుర్తింపును ఉపయోగించే సంభాషణ ఆధారిత కృత్రిమ మేధ సేవల గురించి ఆమె తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వ్యక్తిత్వ హక్కులకు రక్షణ సమంత వ్యక్తిత్వ, ప్రచార హక్కులకు భంగం కలిగించేలా కంటెంట్ రూపొందించి ప్రచారం చేసినట్లు ప్రాథమికంగా కనిపిస్తోందని కోర్టు పేర్కొంది.





## తొలి సినిమాకే రూ.70 లక్షలు.. ఇప్పుడు కోట్లకు మహారాణి

సినీ పరిశ్రమలో కొందరు కథానాయికలు తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుని వరుస అవకాశాలతో స్టార్ హీరోయిన్లుగా ఎదుగుతుంటారు. మరికొందరు మాత్రం కొన్ని సినిమాలకే పరిమితమవుతారు. అయితే బాలీవుడ్‌లో అగ్ర కథానాయికగా ఎదిగిన కత్రినా కైఫ్‌కు తెలుగు సినిమాతోనూ ప్రత్యేక అనుబంధం ఉంది. కెరీర్ ప్రారంభంలోనే తెలుగులో నటించిన ఆమె.. తొలి తెలుగు చిత్రానికే భారీ పారితోషికం అందుకున్నట్లు అప్పట్లో వార్తలు వచ్చా యి.'మల్లీశ్వరి'తో తెలుగు తెరకు వెంకటేశ్ కథానాయకుడిగా కె. విజయభాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'మల్లీశ్వరి' 2004లో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ చిత్రంతోనే కత్రినా కైఫ్ తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. అప్పటికి ఆమె సినీ ప్రయాణం ప్రారంభ దశలోనే ఉన్నప్పటికీ.. ఈ సినిమా కోసం సుమారు రూ.70 లక్షల పారితోషికం అందుకున్నట్లు ప్రచారం జరిగింది. ఆ సమయంలో కథానాయికకు ఈ స్థాయిలో పారితోషికం రావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

Apublished by **KALIDINDI SUMALATHA**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of RS USAR PUBLICATIONS, 1ST FLOOR, H.NO. 59-5-7, PALLAVI APARTMENTS, ITI COLLEGE ROAD, OPP MRF SHOW ROOM, VIJAYAWADA, N T R, ANDHRA PRADESH - 520008 edited by **RAGHURAMA RAJU KALIDINDI** and printed by **KALIDINDI SUMALATHA** at KING DIGITAL OFFSET PRINTERS, 24 11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA 4TH LINE, MAHALAKSHMIGUDI NEAR, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003. PRGI NO: APTEL/26/A7657, Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467